కోదండరాముడిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మానవ హక్కుల చైర్మన్ సీతారామమూర్తి, రిటైర్డ్ జడ్జి వై.వి. రామకృష్ణ శనివారం ఉదయం ఒంటిమిట్ట కోదండరాముడిని దర్శించుకున్నారు వీరిని టిటిడి సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సీత రామ లక్ష్మణ స్వామి వద్ద ప్రత్యేక ప్రత్యేక ప్రజలు చేశారు. అనంతరం వారిని శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఆలయ అర్చకులు రామాలయం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జీలు, కోర్టు సిబ్బంది, సిఐ పురుషోత్తం రాజు, పోలీసులు, టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

స్వాగతం పలుకుతున్న అర్చకులు

ప్రజాగళం బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

ప్రొద్దుటూరును అభివృద్ధి చేస్తా

- ప్రశాంత వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతా
- ఉక్కు పరిశ్రమకు ఒక్క ఇటుకా పెట్టని వైనం
- ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తాం
- ముస్లిం మైనార్టీలు జగన్ చెప్పేది వినొద్దు
- ప్రొద్దుటూరుకు రాచమల్లు ఓ ముల్లు
- ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

ప్రొద్దుటూరును ప్రశాంత వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతానని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో ప్రజాగళం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో నియంత పాలన సాగుతోందన్నారు. ఇసుక దందా దగ్గర నుంచి బెట్టింగ్, మట్కా, గుట్కా, గంజాయి, బియ్యం, డీజిల్ మాఫియా, సెటిల్మెంట్స్, కమీషన్లు, నకిలీ నోట్లు వంటి అసాంఘిక వాతావరణం రాజ్యమేలుతోందని చెప్పారు. జిల్లాలోని కడప, పులివెందులకు ఒక్క పరిశ్రమా రాలేదని చెప్పారు. కడప ఉక్కు పరిశ్రమకు రెండు సార్లు శంకుస్థాపనలు చేశారని, ఐదేళ్లవుతున్నా ఒక్క ఇటుకా పేర్చలేదని తెలిపారు. కడప పార్లమెంట్ బరిలో వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాష్‌రెడ్డిని పోటీ పెట్టి ఓట్లు వేయమంటావా, నిర్ధోషిగా తేలే వరకు బయటే ఉంచడం తెలియదా అని నిలదీశారు. బుల్లెట్‌లాంటి భూపేష్‌రెడ్డి నిలబెట్టానని, ఆలోచించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముస్లిములూ జగన్ మాట వినొద్దని విజ్ఞప్తి చేశారు. చిన్నాన్న హత్య కేసులో సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టి తప్పుడు మాటలు మాట్లడతావా అంటూ ఎద్దేవా చేశారు. ఇటువంటి నాయకునికి ఓట్లు వేస్తే ఎవరికీ రక్షణ ఉండదని హెచ్చరించారు. ప్రొద్దుటూరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 160 అసెంబ్లీ సీట్లు, 25 ఎంపీ సీట్లను గెలుచుకుంటామని ధీమాను వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లు ఓ ముల్లుగా మారి దోచుకుంటున్నాడని విమర్శించారు. బిసిలు ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. నందం సుబ్బయ్యను దారుణంగా హత్య చేశారన్నారు. ఒంటిమిట్టలో ఓ చేనేత కుటుంబాన్ని వైసిపి నాయకుల ఆరాచకాలకు బలైందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు రూ.1500, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో విద్యార్థుల తల్లిఖాతాల్లో రూ.15 వేలు జమ చేస్తామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, 90 శాతం సబ్సిడీతో బిందుసేద్యం పరికరాలు, మెగా డిఎస్సీ, ఇంటింటికీ తాగునీరు, 50 ఏళ్ల నిండిన బిసిలకు పెన్షన్, రాష్ట్రాన్ని ప్రపంచంతో అనుసంధానిస్తామని వంటి హామీల వరద పారించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లింగారెడ్డి, ముక్తియార్ గుర్తింపు, గౌరవం ఇస్తామని తెలిపారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి పార్టీ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్‌లో రూ.2.30 కోట్లు ఆస్తి చూపిన రాచమల్లు, రూ.150 కోట్లకు ఎలా చేరుకుందో చెప్పాలని నిలదీశారు. రూ.516 కోట్లతో చేసిన శంకుస్థాపనలకు ఒక్క అడుగు ముందుకు పడలేదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో పేదలను ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ చదివిన యువతకు సాఫ్ట్‌వేర్ వంటి ఉద్యోగావకాశాలు చంద్రబాబు దూర దృష్టితోనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఆయన దూరదృష్టితోనే సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో రెవెన్యూ జనరేట్ అయిందని చెప్పారు. హెలిపాడ్ వద్ద టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాజంపేట అభ్యర్థి సుబ్రమణ్యం కలిశారు. కార్యక్రమంలో సిఎం సురేష్‌నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం తెల్పుతున్న చంద్రబాబు

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు

చంద్రబాబును అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - కడప

దళిత ద్రోహి చంద్రబాబును వెంటనే అరెస్టు చేయాలని వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ వినోద్ కుమార్ అన్నారు. ప్రజాగళం యాత్రలో శింగనమల వైసిపి అభ్యర్థి వీరాంజనేయులుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు నాయుడుపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ శనివారం కడప కొత్త బస్టాండ్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబన్లుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజానికి పేదలు, దళితులంటే చంద్రబాబుకు మొదటి నుంచి చాలా అలుసు అని చెప్పారు. తరచూ వారిని హేళన చేస్తూ మాట్లాడడం ఆయనకు పరిపాటిగా మారింది అన్నారు. ఆయన సిఎంగా ఉన్న సమయంలోనే ఎస్‌లుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాలంటే బాబు దృష్టిలో వారు కేవలం తమకు ఓట్లు వేసి, అగ్రకుల దురహంకారుల అడుగులకు మడుగులొత్తే వారు మాత్రమే అన్నారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎస్‌సి సెల్ నగర అధ్యక్షులు కె. బాబు, నగర ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మీ నారాయణ, కార్పొరేటర్లు కె. బాబు, త్యాగరాజు, చెన్నయ్య, బండి ప్రసాద్, రాజా జిల్లా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు మల్లూరి. జాషువ, శివా నాయక్, వేణుగోపాల్ నాయక్ నగర అధ్యక్షులు నాగరాజు, విజయకిశోర్, సిహెచ్. సునీల్, సాయి బాబా,డేవిడ్,సందీప్ రెడ్డి, మరియు జిల్లా , నగర నాయకులు జయచంద్రా రెడ్డి, రాంమోహన్ రెడ్డి, మధు, సంపత్ కుమార్, రవి, మనోజ్, ఇలియస్, పవర్ అల్తాఫ్, మనోజ్, రమేష్ రెడ్డి, అలీ, అంజి, డేవిడ్, నాగ మల్లారెడ్డి, రమేష్, మహిళా నాయకులు చైతల్య, విజయకుమారి, తులసమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చడం అభినందనీయం

ప్రజాశక్తి-చెన్నూరు

మండు వేసవిలో ప్రజలకు మంచినీరు ఇచ్చి వారి దాహార్తిని తీర్చడం అభినందనీయమని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సమీపంలోని జి.వై కాంప్లెక్స్‌లో నిర్వాహకులు జి.వై. అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా జి.ఎన్. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ చూసినా తాగునీటితో వ్యాపారం చేసే ప్రస్తుత రోజుల్లో ఉచితంగా ప్రజలకు శుద్ధిచేసిన మంచి నీటిని అందించడం ఎంతో శుభపరిణామమని చెప్పారు. ఈ కాంప్లెక్స్ కొత్త రోడ్డు నుంచి పాత రోడ్డు వరకు ప్రధాన రహదారి కావడం, ఈ కాంప్లెక్స్ చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు, బ్యాంకులు, మీసేవ కేంద్రాలు ఉండడంతో అటు ప్రయాణికులకు, ఇటు బాటసారులకు, వివిధ పనుల మీద వచ్చే వినియోగదారులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాగే మరికొంత మంది దాతలు ముందుకొచ్చి ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజల దాహార్తిని తీర్చిన వారవుతారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ దుకాణదారులు, ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

22 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-కాశినాయన

మండల పరిధిలోని నరసాపురం, మిద్దెల గ్రామ పంచాయతీలకు చెందిన 22 మంది వాలంటీర్లు శనివారం రాజీనామా పత్రాలు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డికి అందజేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ రాజీనామా పత్రాలు ఇచ్చిన విషయం వాస్తవమేనని, వీటిని ఎంపిడిఒకు సమర్పించామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి ఏమీ న్యాయం చేయలేమనే ఉద్దేశంతో రాజీనామా చేశామని వాలంటీర్లు తెలిపారు. పైగా టిడిపి వారు తమపై నిందలు వేస్తున్నారని, తాము ఏగ్రామంలో తిరిగినా రాజకీయ బురద చల్లుతున్నారని, వాటిని భరించలేకనే రాజీనామా చేశామని పేర్కొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

కడప అర్బన్ : ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కడప జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల, ఉద్యోగులకు చెల్లిస్తామన్న బకాయిలన్నింటిని వెంటనే ఇవాంవలరి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే పదవ తరగతి మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయులకు వేసవి దృష్ట్యా మెరుగైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వెంటనే ఎలక్షన్ కమిషన్ అనుమతి పొంది వెంటనే డిఎస్‌సి నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'ఫాతిమా'లో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కడప సిటీ

నగరంలోని ఫాతిమా మెడికల్ కళాశాలలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు ఎస్.వి. సతీష్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రజల మధ్య ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.క్యూ జవ్వాద్, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ ముర్తుజా, కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఓబులేసు, వైద్యులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి, ఫాతిమా కళాశాల యజమాన్యం

విధుల కేటాయింపులో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి ఏడాది పదవ తరగతి మూల్యాంకనాన్ని సుదీర్ఘ అనుభవం ఉన్నవారితో చేయించేవారిని ఈ సారి వారికి విధులు కేటాయించకుండా పదవ తరగతి బోధించని వారికి, సస్పెండ్ అయినవారికి, ఒక సబ్జెక్టు బదులు మరొక సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులకు, తక్కువ అనుభవం కలిగిన వారికి మూల్యాంకన విధులు కేటాయించడం దారుణమని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. కడప జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన ఉత్తర్వులు సవరించాలని శనివారం యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పదవ తరగతి పరీక్షలు, మూల్యాంకన రాష్ట్ర పరిశీలకులు ఎం.వి.కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటిని సవరించే విధంగా డిఇఒకు తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. సుదీర్ఘ అనుభవం, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులకు, ప్లస్ టు ఉన్నత పాఠశాలల్లో పనిచేసే పిజిటిలు, సుదీర్ఘకాలంగా పదవ తరగతి బోధిస్తున్నప్పటికీ వారికి మూల్యాంకన విధులు కేటాయించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. లాంగ్వేజ్ పండిట్‌లు గతంలో పదవ తరగతి బోధించిన సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో జూనియర్లకు విధులు కేటాయించి సీనియర్లను పక్కన పెట్టడం మొదలైన తప్పిదాలను సవరించాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులు, 60 సంవత్సరాలు పైబడిన ఉపాధ్యాయులకు, ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందువల్ల మూల్యాంకన కేంద్రంలో తగినన్ని ఫ్యాన్లు, చలువ పందిర్లు, చల్లని తాగునీరు, మజ్జిగ మొదలైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సి.వి.రమణ నాయకులు అనిల్ కుమార్, బత్తుల చంద్రశేఖర్, ఎడాల సురేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సమీర్ బాష పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి : ఎపిటిఎఫ్

ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు మెరుగైన వసతులు కల్పించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి కోరారు. శనివారం డిఇఒ అనురాధకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మూల్యాంకన విధులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు చల్లని మంచినీటి వసతి, సౌకర్యవంతంగా కూర్చోవడానికి అవసరమైన బెంచీలు, మహిళా ఉపాధ్యాయులకు సరిపడా మరుగుదొడ్లు, ఎక్కువ సంఖ్యలో ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని కోరారు. 58 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని, వికలాంగ ఉపాధ్యాయులను, మూల్యాంకన విధుల నుంచి మినహాయించాలని పేర్కొన్నారు. స్పెషల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు టిఎ, డిఎలను చెల్లించాలని, 2023 సంవత్సరం మూల్యాంకన విధుల్లో పాల్గొన్న కొంతమంది ఉపాధ్యాయులకు మూల్యాంకన రుసుమును చెల్లించలేదని, వెంటనే ఇవ్వాలని తెలిపారు. మూల్యాంకనం ముగిసిన వెంటనే రుసుం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ బాదుల్లా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్ బాషా, శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ గురయ్య, నరసింహారెడ్డి ,రామచంద్రారెడ్డి, రామసుధాకర్ రెడ్డి, మస్తాన్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర పరిశీలకులకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

బిజెపికి ఘోర పరాజయం తప్పదు : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

ఎలక్ట్రోరల్ బాండ్ల కుంభకోణం భయం భారతీయ జనతా పార్టీని వణకిస్తోందని, ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మైనార్టీ విభాగపు ఉపా ధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ జోస్యం చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రపంచస్థాయిలో ఎలక్ట్రోరల్ బండ్ల అవినీతి కుంభకోణం బహిర్గతమైనప్పటి నుంచి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెన్నుల్లో వణుకు పుట్టిందన్నారు. ఆనాటి నుండి లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తప్పదని ప్రతిపక్ష పార్టీల నేతలను అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిణామాల అనంతరం న్యాయవ్యవస్థను, దేశంలోని ప్రజాస్వామ్యాన్ని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ న్యాయవ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లేలా మాట్లాడటం సరికాదన్నారు. దీనిపై సుమారు 600 మంది న్యాయవాదులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడుకు ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారని తెలిపారు. ఈ లేఖలో పలు అవినీతి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న రాజకీయ నాయకులు, ఆ పార్టీలు ఒక సమూహంగా ఏర్పడి న్యాయవ్యవస్థ పై దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆరో పించినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు రాజకీయ పార్టీలు, నాయకులు న్యాయవ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇది తారాస్థాయికి చేరిందని, వీటిని వెంటనే ఆపకపోతే పెను ప్రమాదం తప్పదని సదరు 600 మంది న్యాయవాదులు సిజెఐకి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై అపద్ధపు విమర్శలు చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టు బిజెపి అమలు చేస్తున్న ఎలక్ట్రోరల్ బాండ్లపై వాటిని అవినీతి బాండ్లుగా, రాజ్యాంగ వ్యతిరేక చట్టంగా రద్దు చేసిందన్నారు. అవినీతి బాండ్ల ద్వారా భారతీయ జనతా పార్టీ సుమారు రూ. 8, 225 కోట్ల మేర అవినీతి సొమ్మును వివిధ కంపెనీల ద్వారా వసూలు చేసిందన్నారు. ఎప్పుడూ కనీవిని ఎరుగని స్థాయిలో ఈ ప్రపంచస్థాయి అవినీతి కుంభకోణం బహిర్గతం కావడంతో విశ్వగురువుకు ముచ్చమటలు పడుతున్నాయని ఎద్దేవ చేశారు. సమావేశంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. వెంకటరమణారెడ్డి, ఓబిసి జిల్లా చైర్మన్ కుల్లాయప్ప పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పఠాన్ మహమ్మద్ అలీఖాన్

రేపటి నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

కడప అర్బన్ : పటేల్ రోడ్డులోని ఉన్న మిత్ర యోగా సెంటర్‌లో 30 రోజుల పాటు నిర్వహించే యోగా శిక్షణ కొత్త బ్యాచ్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ రంగనాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణా యామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రి యలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు. శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్, 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9848861206, 7013238986లలో సంప్రదించాలన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

కడప అర్బన్ : నగరంలో 26వ డివిజన్‌లో టిడిపి ఇన్‌ఛార్జి చవలముడి శంకర్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 164లో ఇంటింటికి తిరిగి శంఖారావం బాబు సూపర్ - 6 పథకాలు స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యధర్శి జలతోటి జయకుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి కొమ్మాలపాటి సుబ్బారాయుడు, తెలుగు మహిళ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు చవలముడి మౌనిక, అచ్యుత్,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ విశ్వనాథ్, టిఎన్ఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, పద్మిని, చరణ్, పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు మైలవరం డ్యామ్ నుంచి రోజుకు 240 క్యూసెక్(58 మిలియన్ లీటర్స్ పర్ డే) విడుదల చేస్తున్న నీటిని ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలసి నగరపాలక కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పరిశీలించారు. ఉప్పరపల్లి కెనాల్ వద్దకు చేరుకున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అక్కడ నుంచి లింగంపల్లి వరకు వెళ్లే నీటి మార్గాన్ని రాళ్ల వంక, బచుంపల్లి, వాటర్ గండి ప్రాంతాలను పరిశీలించారు. రాళ్ల వంక వద్ద బండ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. నీరు లింగంపల్లెకు చేరుకోవటానికి కెనల్స్‌లో ఉన్న మట్టిని జెసిబి, హిటాచి, డోజర్ల ద్వారా దారి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మోటార్ల ద్వారా నీటి అపహరణ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగంలోని ఎలక్ట్రికల్ వర్కర్స్ ద్వారా నీటి ప్రవాహ ప్రాంతమంతా తనిఖీ చేస్తూ ఎక్కడా కూడా మోటార్స్ ద్వారా నీటిని అపహరించకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. మైలవరం నుంచి నీటి ప్రవాహ ప్రాంతాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించాలని తెలిపారు. గండి నుంచి లింగంపల్లి వరకు నీటి ప్రవాహం కోసం ట్రెంచ్ ఏర్పాటయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నగర ప్రజలకు నీరు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ వారికి ఇచ్చినటువంటి విధులను తప్పనిసరిగా పాటించాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచనలను ఇచ్చారు.

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్

కొరడా! ప్రజా'దృష్టి'

ఎన్నికల కమిషన్ కొరడా ఝులిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొనే వాలంటీర్లు మొదలుకుని జిల్లా ఉన్నతాధికారుల వరకు ఎవరినీ ఉపేక్షించడం లేదు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా 14 మంది వాలంటీర్లపై వేటు వేసింది. గత 15 రోజుల కిందట కలసపాడుకు చెందిన ఓ దిగువ స్థాయి ఉద్యోగిశ్రీతీ, తాజాగా డిసిసిబి చీఫ్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్‌పైనా వేటు వేసింది. జిల్లా ఉన్నతాధికారుల్లో ఉలికిపాటుకు గురిచేసింది. టిడిపి ఎమ్మెల్సీ రాంగోవింద్‌రెడ్డి డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డిపై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈయనతోపాటు మరో ఉన్నతాధికారిపై కూడా ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు ఎస్‌పిలపై ఫిర్యాదు చేయడం, ఇసి వివరణ కోరడం వంటి పరిణామాల నేపథ్యంలో అధికార యంత్రాంగం ఉలిక్కి పడింది. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లాలోని ఒంటిమిట్ట కోదండ రామాలయ రాష్ట్ర ఉత్సవాల నేపథ్యంలో కలెక్టర్ ఉత్సవ నిర్వహణ అధికారులను అప్రమత్తం చేశారు. ఎటువంటి పొరపాటు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించడం గమనార్హం. ఎన్నికల ప్రచారాలకు సైతం అనుమతి తీసుకోవాలని ఇసి కోరుతుండడంపై అభ్యర్థుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గతంలో ఇటు వంటి తరహా ధోరణి లేదు. తాజాగా ఇటువంటి నిబంధన అమలు చేయడం జీర్ణించుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఉద్యోగుల దగ్గరి నుంచి రాజకీయ నాయకులు, చివరికి మీడియా వరకు అన్ని వ్యవస్థలపైనా ఎన్నికల కమిషన్ డేగకన్ను వేసింది. ఇదేతరహా నిబంధనలతో కూడిన వాతావరణం చివరి వరకు సాగితే పటిష్టమైన, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగే అవకాశం ఉంటుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో నిబంధనలు ఎలా ఉల్లంఘనలకు గురయ్యాయో తెలిసిందే. ఇటువంటి వాతావరణానికి భిన్నమైన రీతిలో ఎన్నికల కమిషన్ సాగుతుండడం ప్రశంసనీయమనే చెప్పాలి. ప్రజాస్వామిక వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాప్రాయానికి మన్నిక దక్కుతుంది. ఫలితంగా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రభుత్వం సజావుగా పాలన చేయడానికి అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో బడితే ఉన్న వాడితే రాజ్యమనే వాతావరణం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యానికి ఎనలేని హాని జరుగుతుంది. ఫలితంగా ఇటువంటి ధోరణి నియంతృత్వానికి దారి తీస్తుందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : జిల్లాలో ప్రస్తుతం ఎండల తీవ్రత దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ అధికారులు మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కోరారు. శనివారం నగర అధ్యక్షులు షేక్. షాకీర్‌తో కలిసి స్థానిక పాత బస్టాండు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోజు రోజుకూ ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరింతగా ఎండ వేమిడికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇటువంటి తరుణంలో ప్రభుత్వ అధికారులు జిల్లా వ్యాప్తంగా, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రలు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

గంగమ్మ జాతరలో అన్నదానం

కడప అర్బన్ : నగరంలోని పాలెంపల్లె రుకవారిపల్లెలో వెలసిన గంగమ్మ జాతర ఉత్సవాలను శనివారం ఆలయ చైర్మన్ పాలెంపల్లి జయభారత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహరీ
ఆదివారం (సా)	సోమవారం (ఉ)
6.30	4.55

హరికృష్ణకు నియామక పత్రాన్ని అందిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా తోటంశెట్టి హరికృష్ణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీగా పులివెందుల పట్టణానికి చెందిన బలిజ సంఘం ఉపాధ్యక్షుడు తోటంశెట్టి హరికృష్ణ రాయల్ నియమితులయ్యారు. ఆ మేరకు శనివారం వైఎస్ మనోహర్‌రెడ్డి ఇంట్లో నియామక పత్రాన్ని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, స్టేట్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పురపాలక వైస్ చైర్మన్ హాఫీజ్ అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనమీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్‌రెడ్డికి, వైయస్ భాస్కర్‌రెడ్డికి, వైయస్ మనోహర్‌రెడ్డికి, వైయస్ మదనమోహన్‌రెడ్డికి, వైయస్ అభిషేక్‌రెడ్డికి, దేవరెడ్డి శివశంకర్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీగా పులివెందులకు చెందిన ఎస్ మహమ్మద్ బాషాను నియమించారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘ చైర్మన్ రసూల్, బలిజ సంఘ మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కాపునాడు నాయకులు సోపాల వీర, కౌన్సిలర్లు, కిషోర్, ఖాదర్, డేనియల్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కుమ్మరికొట్టలులోని భగత్ సింగ్ కాలనీ వద్ద కడప-కర్నూల్ జాతీయ రహదారిపై అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల ఆర్థిక సహాయంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు సుబ్బారెడ్డిగారి మల్లారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బొంగు ప్రశాంత్, బైసాని రామచంద్రారెడ్డి, నియాజ్, ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు, వేములూరు మాల కొండయ్య, పాపన రాజశేఖర్, కృష్ణ, కోగటం కొండారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

పన్ను ఉగ్రవాదానికి పాల్పడడం దుర్మార్గం

-పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆదాయపు పన్ను శాఖ ద్వారా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాంగ్రెస్‌తోపాటు విపక్షాలపై పన్ను ఉగ్రవాదానికి పాల్పడడం దుర్మార్గమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి చేతిలో ఐటి, ఈడి, సిబిఐ కీలుబొమ్మలుగా మారాయని తప్పుపట్టారు. ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్‌కు చెందిన రూ.270 కోట్లు మేరకు 11 బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిందన్నారు. అందులో నుంచి ఆదాయ పన్నుశాఖ రూ.135 కోట్లు స్వాధీనం చేసుకుందని తెలిపారు. ఇది చాలక మళ్లీ రూ.1,823 కోట్లు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీకి, రూ.11 కోట్లు చెల్లించాలని సిపిఐ పార్టీకి డిమాండ్ నోటీసులు పంపడం అత్యంత దారుణమన్నారు. ఎన్నికల వేళ రాజకీయ ప్రత్యర్థి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడమే బిజెపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని తెలిపారు. ఆంగ్లేయులనే దేశం నుండి తరిమికొట్టిన కాంగ్రెస్ పార్టీ బిజెపి ఉడత ఊపులకు భయపడదని తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిజెపికి గుణపాఠం చెబుతారని తులసిరెడ్డి తెలిపారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల కేంద్రంలోని సిఎస్ఐ, సిఎస్ఐ(ఎస్పీజీ)చర్చి పాస్టర్లు రెవరెండ్ దేవసహాయం, సంతోష్ బాబు ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్ నుండి సిఎస్ఐ, సిఎస్ఐ (ఎస్పీజీ), ఆర్‌సిఎం, మన్నా, హెబ్రోన్ చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, క్రైస్తవులు పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్నారు.

అనాథల ఆకలితీర్చడం సంతోషకరం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ఎస్వీ గిరి కాలనీకి చెందిన మిద్దె పాములేటి తల్లి మిద్దె ఓబులమ్మ 5వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమంలో శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. తన తల్లి వర్ధంతి, జయంతి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని పాములేటి అన్నారు. కార్యక్రమంలో జగదీష్‌శెట్టి, శ్రీకాంత్ బాబు, చెర్లోపల్లె బ్రదర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏసు కరుణాలయ ఆశ్రమంలో అన్నదానం

నియోజకవర్గ వైసిపి నాయకులు డాక్టర్ చింతా నవజ్యోత్‌రెడ్డి తన నానమ్మ చింతా సుభద్రమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన ఆధ్వర్యంలో మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయ అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఇమ్మానియెల్ పాల్గొన్నారు.

దాతల ద్వారా రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామికి విచ్చేయు భక్తులకు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులివెందుల పట్టణ వాస్తవ్యులు ఎడుగూరి శ్రీనివాసరెడ్డి, ధర్మపత్ని స్వర్ణలత, వారి కుటుంబ సభ్యులు రూ.25,116 విరాళం అందజేశారు. అలాగే వివిధ భక్తుల ద్వారా వచ్చిన మొత్తం కలిపి రూ.50,000 విరాళం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ కావలి క్రిష్ణతేజ తెలిపారు.

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని శ్రీరాంనగర్‌కు చెందిన నరసింహులు అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడు నాగేంద్రను శనివారం అరెస్టు చేసినట్లు సిఐ చాంద్ బాషా తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సిఐ విలేకరులతో మాట్లాడుతూ నాగేంద్ర సంసారం గురించి అక్కడక్కడా శివ, శ్రీనివాసులు, నరసింహులు అనే ముగ్గురు చర్చించుకొంటున్నారనే ఉద్దేశంతో.. మనసులో కక్ష పెట్టుకున్న నాగేంద్ర ఈ నెల 24న రాత్రి స్థానిక గండి రోడ్డులోని రవిరెడ్డి పెట్రోలు బంకు సమీపంలో ఉన్న గోగుల శ్రీనివాసులు, గోగుల నర్సింహులు, వల్లెపు శివ అనే వ్యక్తులపై కత్తితో దాడి చేశాడు. దాడిలో నర్సింహులు, శివ, శ్రీనివాసులు, నాగేంద్రలకు రక్త గాయాలయ్యాయి. నలుగురిని చికిత్స నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. వీరిలో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న నరసింహులు అనే వ్యక్తి ఈనెల 26న మృతి చెందినట్లు సిఐ తెలిపారు. ఆ మేరకు హత్య కేసు నమోదు చేసినట్లు చెప్పారు. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన నాగేంద్రను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ వివరించారు.

30 లీటర్ల నాటుసారా స్వాధీనం

వేంపల్లె : మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చాంద్‌బాషా తెలిపారు. శనివారం వచ్చిన సమాచారం మేరకు సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో తనిఖీలు చేపట్టారు. నాటుసారా కోసం ఏర్పాటు చేసిన స్థావరంపై దాడి చేశారు. 500 లీటర్ల నాటుసారా కోసం సిద్ధంగా ఉన్న బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఆర్‌టిపిపి కాలుష్యం.. దెబ్బతింటున్న ప్రజారోగ్యం, పంటలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ఆర్‌టిపిపి నుండి ఎక్కువగా వెదజల్లుతున్న కాలుష్యం వల్ల వాతావరణం దెబ్బతింటోంది. విద్యుత్తు ఉత్పత్తి కోసం స్టేజ్ 1,2,3,4 చిమ్నీలు ఏర్పాటు చేశారు. వీట నుంచి నుంచి రెండు చిమ్నీల ద్వారా విపరీతంగా వెలువడే పొగ, బూడిద, దుమ్ము, ధూళి గాలిలో వ్యాపించి తీవ్ర కాలుష్యం ఏర్పడుతోంది. తద్వారా గాలి, నీరు, వాతావరణం కాలుష్యమవుతున్నాయి. కాలుష్యం ధాటికి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముద్దనూరుకు ఆర్‌టిపికి 9కిలోమీటర్లు దూరం ఉంది. దూరంగా ఉన్న ముద్దనూరులో ఇలాంటి పరిస్థితి ఉంది. ఇక ఆర్‌టిపిపి సమీపాన ఉన్న గ్రామాల పరిస్థితి దారుణంగా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నిలిపిన వాహనాలు, బైకులు దుమ్ముతో నిండు కుంటున్నాయని వాపోతున్నారు. ఇళ్లల్లోకి దుమ్ము, ధూళి చేరి పేరుకుపోతోందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. విపరీతంగా పెరిగిపోయిన కాలుష్యంతో వ్యాధుల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెదజల్లుతున్న బూడిద, దుమ్ము, ధూళి వల్ల నీరు, గాలి, వాతావరణం కాలుష్యం కావడంతో అనారోగ్యం బారిన పడు తున్నామని ఆవేదన చెందుతున్నారు. గతంలో ఇంత కాలుష్యం లేదని, ప్రస్తుతం కొన్ని

చిమ్నీల నుంచి వెలువడుతున్న పొగ, బూడిద, కాలుష్యం

ఎక్కువంగా కాలుష్యం వెదజల్లుతోందని అల్లాడిపోతున్నారు. ఆర్‌టిపిపి నుండి వెదజల్లుతూ వ్యాపిస్తున్న కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

అభద్రతాభావం, అపనమ్మకంతో పనిచేయకండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నాయకులు, కార్యకర్తలు అభద్రతాభావం, అపనమ్మకంతో పని చేయవద్దని, పార్టీపై, తనపై నమ్మకం ఉంచి పనిచేయాలని పులివెందుల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను కూడా ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారని, వాటన్నిటిని ఎదుర్కొని ఈరోజు మనమందరం నిలబడ్డామని పేర్కొన్నారు, ప్రశాంత పోలింగ్ జరిగేలా చూడాలని పులి

సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

వెందుల ప్రజలు మమ్మల్ని కోరారన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇకనుంచి పులివెందులలోనే ఉంటానని నాయకులు, కార్యకర్తలకు ఏ సమయంలోనైనా అందుబాటులోనే ఉంటానని రవి తెలిపారు. సమిష్టిగా కష్టపడి పని చేద్దాం.. విజయాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు వారి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. సమావేశ అనంతరం నాయకులతో విడివిడిగా చర్చించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ముస్లింఒడ్డిపల్లె రఘునాథ్‌రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, ఉన్నతి కృష్ణారెడ్డి, మాబాషా, కాశీం వలి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు అందరూ ఆహ్వానితులే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచి పూర్వవైభవం తెచ్చేందుకు అందరూ ఆహ్వానితులే అని ఆ పార్టీ ఇన్‌ఛార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ పూల మహమ్మద్ నజీర్ అన్నారు. షర్మిల పిసిసి పగ్గాలు చేపట్టిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో వచ్చిన కదలికతో

మాట్లాడుతున్న నజీర్

నియోజకవర్గంలోని కొంత మంది ఉత్సాహవంతులు పార్టీవైపు మొగ్గు చూపు తున్నారని తెలిపారు. . ఈ క్రమంలో ఆయన శనివారం సాయంత్రం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. 1989 నుండి తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానన్నారు. అప్పటి నుండి పలు పదవుల్లో బాధ్యతగా పనిచేస్తూ 2014 అనంతరం వచ్చిన కష్టకాలంలో కూడా పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు.

ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్నానని తెలిపారు. దేశానికి స్వతంత్ర్యం రాకమునుపు పురుడు పోసుకొని జాతీయ పార్టీగా ప్రజల నీరాజనాలందుకుంటున్న కాంగ్రెస్ పార్టీలో పని చేసేందుకు పలువురు ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. ఇలా ప్రజాసేవకు ముందుకు వస్తున్నవారు అధి కారికంగా పనిచేయాలన్నారు. పత్రికలెక్కి ప్రకట నలివ్వడం పార్టీలో ఉన్న క్రమశిక్షణ దెబ్బతిం టుందని, ఇతర పార్టీలకు లబ్ధి చేకూరేలా ఉంటుందన్నారు. జిల్లా నాయకత్వంతో చర్చించి ప్రాథమిక సభ్యత్వం తీసుకొని పనిచేయాలని నజీర్ సూచించారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైసిపి మండలం ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కుమారకాలవ గ్రామ గొల్లపల్లి దళితవాడ, మాదిగ పల్లెలో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ పార్టీలు, కులాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు అందించారని, అవి యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ మన జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, మారెళ్ల మడక సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే సిఎం చేసుకోవాలని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప కోరారు. శనివారం పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించారు. పార్నపల్లి రోడ్డు, రాజీవ్ నగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. ముందుగా ఎన్నికల ప్రచారాన్ని రంగనాథ స్వామి దేవస్థానంలో చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, నంద్యాల హేమాద్రిరెడ్డి, జెసిఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్ బాబు, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, రంగనాయకులు, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, శ్రీరాములు, హరి, నగిరిగుట్ట నాగరాజు, సంపత్, దూదేకుల సంఘ అధ్యక్షుడు ఫక్రుద్దీన్, యూత్ నాయకుడు ప్రదీప్‌కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కల్లూరుపల్లిలో టిడిపి ప్రచారం

చక్రాయపేట : మండలంలోని కల్లూరు పల్లె గ్రామంలో పులివెందుల టిడిపి అభ్యర్థి బీటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటిప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్కసారి అన్నకు అవకాశం ఇవ్వాలని నాయకులు ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొండాపురంలో కేంద్ర బలగాల కవాతు

కొండాపురం : మండల కేంద్రమైన కొండాపురం, తిమ్మాపురం, లావనూరు, పి.అనంతపురం, వెంకయ్య కాల్వ గ్రామాల్లో శనివారం కేంద్ర బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ఓట్లు వేయాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండాలని ప్రత్యేక పోలీసు బలగాలు స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణుగోపాల్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరు కూడా గొడవలు పెట్టుకోవద్దని, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రజలు గుంపులుగా ఉండవద్దని తెలిపారు. ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ యోగేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

ట్యాంకర్ ద్వారా నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

సొంత నిధులతో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని భూమాయపల్లె పంచాయతీ ముత్తులూరుపాడు గ్రామంలో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూగర్భ జలాలు ఇంకిపోవడంతో పశువులు సైతం తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాయి. విషయం తెలుసుకున్న మండల వైసిపి నాయకులు మల్లె ఓబయ్య యాదవ్ తన సొంత నిధులతో ట్యాంకర్ ఏర్పాటు చేసి దాహం తీరుస్తున్నారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేవాభావం కలిగి ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విభిన్నప్రతిభావంతులు, వృద్ధుల పట్ల సేవాభావం కలిగి ఉండాలని ధీనబంధు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి సూచించారు. ఆ ట్రస్టుకు శనివారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విరాళం అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. ఆ మేరకు రూ.14,500 ఆయనకు అందజేశారన్నారు. విరాళం అందజేసిన చక్రపాణిరెడ్డి, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తహశీల్దార్ సౌభాగ్యలక్ష్మి

ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసు కోవాలని తహశీల్దార్ సౌభాగ్య లక్ష్మి తెలిపారు. శని వారం రెవెన్యూ కార్యా లయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ వాతావరణ సమాచారాన్ని ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీలైనంతవరకు ఇంటి నుండి బయటకు రాకుండా ఉండాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వస్తే తల తిరుగుట, వాంతులు, జ్వరం ఇతర అనారోగ్య సమస్యలు ఉత్పన్న మవు తాయన్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె సూ చించారు. ఎండలో గొడుగు లేకుండా తిరగ రాదన్నారు. ముదురు రంగు, మందంగల దుస్తులు ధరించరాదని పేర్కొన్నారు. బాలిం తలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడె బయట తిరగరాదని సూచించారు. వీరిపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. నిమ్మరసం, కొబ్బరి నీరు, చల్లని తాగునీరు అధికంగా సేవించాలని సూచించారు. ఆల్కహాల్, టీ, కాఫీ వంటివి తాగరాదని ఆమె వివరించారు.

నేడు ఎంపీ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం భానుకోటలోని సోమేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు.. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అహోబిలం, రావులకులను, సోమవారం సుంకేసుల గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: KADAPA
E.P. No. 139 of 2023 in O.S. No. 605 of 2020

Between:
1. Smt. Sugavasi Sumathi, Wife of Late S. Giri Ram Prasad, aged about 67 years, Hindu, House Hold,
2. Sugavasi Palakondrayudu, Son of late S. Giri Ram Prasad, aged about 45 years, Hindu, private job,
3. Smt. S. Lakshmi Devi, Wife of T. Sreenivasulu, aged about 47 years, Hindu, House Hold, residing at Akula Veedhi, Kadapa City and District.
Both petitioners 1 and 2 are residing at D.No.8/7, Masapet, Rayachoty Mandal, Kadapa District.
...Petitioners./D.Hrs

Versus

Smt. S. Rakhimunnisa Begum, Wife of S. Buden Sahab, aged about 83 years, Muslim, House hold, resident of Resident of D.No. 36/209-1, Chinna Chowk, Kadapa City and District.
...Respondent/J.Dr

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.20/06/2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప.
సెల్ : 9440673990

చంద్రబాబుతో మాట్లాడుతున్న నక్కలదిన్నె సిద్ధారెడ్డి

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - చాపాడు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో మైదుకూరు నియోజకవర్గంలో పలువురు వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరుకు విచ్చేసిన చంద్రబాబును మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలిసి ఖాజీపేట మాజీ జడ్పీటీసీ ఇరగంరెడ్డి గోవిందరెడ్డి, చాపాడు మండలం నక్కలదిన్నెకు చెందిన శెట్టిపల్లె సిద్దారెడ్డి, నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, నందకిశోర్‌రెడ్డి, తప్పెట ఓబాయపల్లెకు చెందిన లింగారెడ్డి, మానందిరెడ్డి, లింగారెడ్డి, నాగేశ్వరరెడ్డి చేరారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

మాజీ సర్పంచ్ వీరలింగేశ్వరరెడ్డి టిడిపిలో చేరిక

వేంపల్లె : మండలంలోని నందిపల్లె మాజీ సర్పంచ్, వైసిపి నేత వీరలింగేశ్వరరెడ్డి టిడిపిలో చేరారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రొద్దుటూరు పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వీరలింగేశ్వరరెడ్డితోపాటు ఆయన అనుచరులు భారీ సంఖ్యలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పోస్ట్‌మాస్టర్

ప్రజాశక్తి - ముద్దనూరు

తపాలా శాఖ ద్వారా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఖాతాదారులకు చేరువ చేయడంలో పోస్టు మాస్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఖాతాదారులు వాపోతున్నారు. పోస్టు మాస్టర్ సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు, ఖాతాదారులు అంటున్నారు. డిపాజిట్ చేసేందుకు వచ్చిన ఖాతాదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ సరైన సమాధానం చెప్పకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని విమర్శిస్తున్నారు.

తపాలా కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

రికవరింగ్ డిపాజిట్, ఎస్‌బి విత్ డ్రాలు, సుకన్య సమృద్ధి యోజన, సేవింగ్ అకౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, అకౌంట్ క్లోసర్స్ వంటి పలు సేవల కోసం కార్యాలయానికి వచ్చే ఖాతాదారులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపాజిట్ చేయాలన్న నాలుగు, ఐదు రోజులు సమయం పడుతుందని వాపోతున్నారు. డిపాజిట్లు,సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చి పెడుతున్న సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పోస్ట్ మాస్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు, ప్రజలు కోరుతున్నారు.

పోట్లదుర్తిలో పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పోట్లదుర్తి గ్రామంలో శనివారం ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి అవినాష్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా వైసిపిలో చేరిన వారు మాట్లాడుతూ సిఎం జగన్ పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటికి ఆకర్షితులమై ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీలో చేరామన్నారు. వైసిపిలో చేరిన వారిలో వెంకటశివారెడ్డి (వైన్స్), రైస్‌మిల్ శివారెడ్డి, జయరామిరెడ్డి, కుడుముల లక్ష్మిరెడ్డి, చిన్న కులాయిరెడ్డి ఉన్నారు. ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో వైఎస్ అవినాష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి

Union Bank of India (A Government of India Undertaking)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు: 21/58, బిఎస్ఎన్ఎల్ కాంపౌండు వద్ద అనెక్ష్ బిల్డింగ్, హెడ్ పోస్టు ఆఫీసు ప్రక్కన, ట్రంక్ రోడ్, కడప-516001, ఎ.పి.
బ్రాంచి ఇ-మెయిల్-ubin0904074@unionbankofindia.bank; సంప్రదించండి : 8297186554.

స్వాధీనత ప్రకటన
(సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ -8(1))
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతకుంట బ్రాంచ్ (04072),** కడప జిల్లా యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **రుణగ్రహీత: (1) శ్రీ మాదాల రాజేష్ నాయుడు,** తండ్రి మాదాల రామమోహన్ నాయుడు, నివాసం 8-52, 8 వార్డు, రామాపురం గ్రామం మరియు పి.ఓ, దువ్వూరు మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516172, **(2) శ్రీ మాదాల రామమోహన్,** తండ్రి లఖుమయ్య నివాసం 8-52, 8వ వార్డు, రామాపురం గ్రామం& పి.ఓ, దువ్వూరు మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516172 మరియు **హామీదారు: (3) శ్రీ పోలు రామమోహన్ రెడ్డి,** తండ్రి శంకర్ రెడ్డి, నివాసం: 5/216, సంకటి తిమ్మాయపల్లె గ్రామం మరియుపి.ఓ దువ్వూరు మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516172 వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసుల్లో పేర్కొన్న మొత్తం పేర్కొన్న **రూ.12,83,930.00** (రూపాయలు పన్నెండు లక్షల ఎనభైమూడువేల తొమ్మిదివందల ముప్పైమాత్రమే) **మరియు దానిపై వడ్డీ & ఖర్చులను** తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ తేది.**16.01.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిఉన్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను **26.03.2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతకుంట బ్రాంచ్** వారికి బకాయి మొత్తం చెల్లించుటకు లోబడి ఉంటుంది. బకాలకు సంబంధించి చెల్లించిన మొత్తాలను ఏవేని ఉన్నచో ఖాతాలో తుది చెల్లింపు సమయానికి సర్దుబాటు చేయబడును. సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి రుణగ్రహీతలకు అందుబాటులోవున్న సయమానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నియయాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

సెక్యూర్డు అసెట్ వివరణ:
కడప జిల్లా, దువ్వూరు మండలం, చింతకుంట గ్రామపంచాయతీ, రామాపురం గ్రామం, సర్వే నెం.1178లోగల డోర్ నెం.8/52 వద్దగల 1116చ.అ.లు (ప్లింత్ ఏరియా) లేదా 338.80చ.మీ.ల విస్తీర్ణంతో ఎం.రాజేష్ నాయుడు వారి పేరునగల బిల్డింగ్‌తో స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: సి.రమేష్ సైటు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎన్.సుబ్బరాయుడు సైటు, దక్షిణం: ఎం.సుబ్బానాయుడు సైటు.

తేది: 26.03.2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : కడప. — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున**